# నండూరి సుబ్బారావు గారి యెంకి పాటలు - యెంకీ నాతోటి

యెంకీ నా తోటీ రాయే!
మన వెంకటేశరుడ్ని యెల్లి సూసొద్దాము!

ఆవుల్ని దూడల్ని
అత్తోరి కాడుంచి
మూటముల్లీ గట్టి
ముసిలోళ్ళతో సెప్పి ||యెంకీ నా తోటీ రాయే||

ఆసామి మీ దేటో
వూసు లాడుకొంట
కొండ మెట్లన్నీ నీ
కొంగట్టు కెక్కాలి ||యెంకీ నా తోటీ రాయే ||

"రేతిరి పగటేల
రెప్పయ్య కెంకీని
సల్లంగ సూడ"మని
సామితో జెప్పాలి ||యెంకీ నా తోటీ రాయే ||